# AIIMS Bibinagar organises Cyclathon for Wold Obesity Day

AIIMS Bibinagar organizes Cyclothon on occasion of World Obesity Day to have of safe self and safe environment. The tagline was "Don't pollute use cycle to commute"
More than 50 students, nursing officers and faculty took part in the 6 kms long awareness campaign

## సైక్లింగ్‌తో ఆరోగ్యకర జీవనం

### ఎయిమ్స్ సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్

**బీబీనగర్, మార్చి 6:** సైక్లింగ్‌తో ఆరోగ్యకర జీవన శైలి అలవడుతుందని, అంతే గాక కాలుష్యాన్ని తగ్గించినవారమవుతామని ఎయిమ్స్ సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్ అన్నారు. ఎయిమ్స్ వార్షిక సాంస్కృతిక ఉత్సవం, ప్రపంచ ఉబకాయ దినాన్ని పురస్కరించుకొని వైద్య విద్యార్థుల సైక్లోథాన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.



సైక్లోథాన్‌లో పోటీపడుతున్న ఎయిమ్స్ వైద్య విద్యార్థులు

ప్రస్తుతం మారుతున్న జీవనశైలిలో ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుకోవడం ముఖ్యమన్నారు. అందుకు సైక్లింగ్ దోహదం చేస్తుందన్నారు. సైక్లోథాన్‌లో 50 మంది వైద్య విద్యార్థులు పాల్గొనగా, వారికి మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో నితిన్ జాన్, వాతావరణ మార్పుల కమిటీ నోడల్ అధికారి డాక్టర్ రష్మి కుందాపూర్, నర్సింగ్ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# సైకిల్ వినియోగంతో ఆరోగ్యకరమైన జీవనశైలి

**• ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా**

బీబీనగర్: మానవులు సైకిల్ వినియోగించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించుకుని ఆరోగ్యజీవనశైలిని ఏర్పరుచుకోవచ్చని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా సూచించారు. ప్రపంచ ఊబకాయం దినోత్సవం సందర్భంగా సోమవారం ఎయిమ్స్ వద్ద ఉద్దవ్ 2023. సైక్లోథాన్‌లో భాగంగా మెడికల్ విద్యార్థులు, ఫ్యాకల్టీ, నర్సింగ్ అధికారులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు సైకిల్ వినియోగం అవసరమని తద్వారా ఆరోగ్య లాభాలు చేకురుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్, వైద్యులు రష్మి కుందాపూర్, నితిన్ జాన్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.



సైకిల్ ర్యాలీలో పాల్గొన్న మెడికల్ విద్యార్థులు